క్లుప్తంగా

స్కూల్ గేమ్స్‌లో సత్తాచాటిన విద్యార్థిని



కియారాను సత్కరిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

బల్లికురవ: విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ చాటి పాఠశాలకు, మండలానికి జిల్లాకు పేరుప్రఖ్యాతులు తేవటం అభినందనీయమని పెదఅంబడిపూడి ఉన్నత పాఠశాల హెచ్‌యెం శివలింగారావు అన్నారు. తెనాలిలో జరిగిన స్కూల్ గేమ్స్ 67వ అంతర్ జిల్లాల అండర్–17 బాలికల హ్యాండ్ బాల్‌లో పాఠశాలకు చెందిన జే. కియార సత్తాతో విజేతగా నిలిచింది. మంగళవారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించి విద్యార్థిని మెడల్‌తో సత్కరించారు. ప్రకాశం జిల్లా జట్టులో ఉండి జట్టుని విజేతగా నిలిపినందుకు పీడీ అరుణ ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు మార్టూరులో ఆమంచి సమావేశం

మార్టూరు: మార్టూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ పాల్గొంటారని పర్చూరు పార్టీ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే అనే అంశంపై మండలస్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనాలని కోరారు.

తనుబొద్దివారిపాలెంలో..

యద్దనపూడి: మండలంలోని తనుబొద్దివారి పాలెం గ్రామంలోని మస్తాన్‌రెడ్డి కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు జగనే ఎందుకు కావాలనే అనే కార్యక్రమం నేడు బుధవారం నిర్వహిస్తున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ ధూళిపాళ్ల వేణు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి హాజరవుతారన్నారు.

గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం



గ్యాస్ లీకై అగ్నికి ఆహుతైన గృహోపకరణాలు

బల్లికురవ: టిఫిన్ హోటల్‌లో గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం సంభవించింది. ఈఘటన మంగళవారం మండలంలోని చినఅంబడిపూడిలో జరిగింది. స్థానికులక వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు ఇంటి ముందు భాగంలో హోటల్ ఏర్పాటు చేసుకుని తినుబండారాలు తయారు చేసుకుని జీవనాన్ని వెళ్లదీస్తున్నారు. గ్యాస్ లీకై మంటలు చెలరేగటంతో గృహోపకరణాలు, వంటపాత్రలు కాలి బూడిదయ్యాయి. మంటలు పరిసర గృహాలకు వ్యాపించకుండా గ్రామస్తులు మంటలను అదుపులోకి తెచ్చారు. లక్షకుపైగా నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

పాఠశాలకు కుర్చీలు, బీరువా అందజేత



బీరువా అందజేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

అద్దంకి రూరల్: రోటరీక్ల ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఒక బీరువా, ఐదు కుర్చీలు రొటేరియన్ జాగర్లమూడి శివకుమారి సౌజన్యంతో బహూకరించారు. కార్యక్రమంలో ఎంఈవో బీ సుధాకరరావు, రోటరీ అధ్యక్షుడు చిన్ని మురళీకృష్ణ, కార్యదర్శి చప్పిడి వీరయ్య, కొల్లా భువనేశ్వరీ, జాగర్లముడి శివకుమారి, నర్రా శ్రీలక్ష్మీ, యు. దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాస్తు నిపుణుడు ఖాశీంకు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న ఖాశీం సాహెబ్

పర్చూరు (చినగంజాం): మండలంలోని ఉప్పుటూరు గ్రామానికి చెందిన సైంటిఫిక్ వాస్తు నిపుణునుగా పేరొందిన అమ్మద్ ఖాశీంసాహెబ్‌కు డాక్టరేట్ లభించింది. విశ్వజ్యోతి జ్యోతిష, విజ్ఞాన సంస్థ వరంగల్ వారి సౌజన్యంతో ఒక సెమినార్‌ను నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఖాశీంను గౌరవ డాక్టరేట్‌తో సత్కరించారు. అవార్డు దక్కడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఖాశీం తెలిపారు.



అద్దంకిలో హాజరైన ప్రజలు



మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



బైటమంజులూరులో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న కృష్ణచైతన్య

ఆరోగ్యానికి రక్ష.. జగనన్న సురక్ష

- వేడుకలా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు
- ప్రజల నుంచి భారీ స్పందన
- ఏర్పాట్లు చేసిన అధికారులు

అద్దంకి/మేదరమెట్ల/బల్లికురవ/జే.పంగులూరు: ఆరోగ్యానికి రక్ష.. జగనన్న సురక్ష కార్యక్రమం అని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. స్థానిక ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే సీఎం జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, ఉచింతంగా మందులు అందిస్తారని తెలిపారు. ఇలాంటి ఉపయోగ కార్యక్రమాలతో సీఎం ముందుకు వెళ్తుంటే ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలు కుళ్లుకుంటున్నాయన్నారు. లేని పోనివి ప్రజలకు చెవులకు ఎక్కించాలనే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. వీరు ఎంత చెప్పినా ప్రజలు వినే పరిస్థితుల్లో లేరన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేసు పద్మేశ్, కే అనంత లక్ష్మీ, బాపట్ల జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పట్టణ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేశ్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, జేసీఎస్ పట్టణ కన్వీనర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ జే.పంగులూరు మండల పరిధిలోని బైటమంజులూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి రోగులకు మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో గ్రామస్తులకు ఆరోగ్యశ్రీ కార్డులు, శిబిరంలో 378 మంది రోగులు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చక్రవరం రుక్మిణమ్మ తిరుమల రాజు, ఎంపీటీసీ సరికొండ అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షుడు యర్రం శ్రీనివాస రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, ఎంపీడీవో రామాంజినేయులు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ సందిపోగు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

■ బల్లికురవ పాతమల్లాయపాలెం గ్రామంలో వైద్య శిబిరాన్ని చైతన్య ప్రారంభించారు. క్యాంపులో మండల ప్రత్యేకాధికారి బాల సుబ్రమణ్యం, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతలపేరయ్య, సర్పంచ్ రాఘవరావు, వైద్యాధికారులు రమీజ్ అహమ్మద్, అనిల్, భారతి, సాధన్య పాల్గొన్నారు.

■ పేదలకు నాణ్యమైన వైద్యం అందిచడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని మేదరమెట్ల ఎంపీడీవో సురేష్‌బాబు అన్నారు. అందులో భాగంగానే కొరిశపాడు మండలంలోని పమిడిపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 344 మంది రోగులకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుశీల, డాక్టర్లు కే.శశికళ, ఎం.అనీష్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

జేఏఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి..

చినగంజాం/మార్టూరు/యద్దనపూడి/కారంచేడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు. చినగంజాం మండలంలోని రాజుబంగారుపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జెడ్పీ అడిషినల్ సీఈవో హనుమంతరావు క్యాంపును పర్యవేక్షించారు. కార్యక్రమంలో తహశీల్దారు పీ పార్వతి, గ్రామ సర్పంచ్ డీ భూలక్ష్మి, ఎంపీడీఓ స్వరూపరాణి, వైద్యులు డాక్టర్ విజయభాస్కర్, పీ సాయిశ్రీచరణ్‌లు, పాదిలి రాఘవ, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, స్టాఫ్‌నర్స్‌లు, ఏఎన్‌ఎంలు, ఆశలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

■ ఇంకొల్లు మండలంలోని పూసపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ నిహారిక, డాక్టర్ సజన్‌విజయన్, స్థానిక వైద్యులు డాక్టర్ అంజలీ, డాక్టర్ రాజేష్‌లు వైద్య సేవలందించారు. కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి రమేష్‌బాబు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఈఓఆర్‌డీ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పీ రమాదేవి, ఉప సర్పంచ్ రాంబాబులు పర్యవేక్షించారు. సీహెచ్‌ఓ కోటేశ్వరరావు, పీహెచ్‌ఎన్ సహస్ర, హెచ్‌వీ ప్రభావతి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

■ పేదలకు ఉచితవైద్యం అందించటమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టినట్లు యద్దనపూడి ఎంపీపీ పులగం రజనీ అన్నారు. మండలంలోని యనమదల గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష మెడికల్ క్యాంపును ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణకుమారి, వైద్యాధికారులు సుభాషిణి, ఎస్.సుమన్‌రెడ్డి, వినీతా, నిహారికా, హరికృష్ణ, వీరబాబు, సర్పంచ్ రాయి పృథ్వీరాజ్, వైస్ ఎంపీపీ ఐమాల శ్యాంసన్, మారెళ్ల శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి వాణి తదితరులు పాల్గొన్నారు.

■ మార్టూరులోని రాయల్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైద్యులు 286 మంది రోగులను పరీక్షించారు. ఎన్ఆర్ఐ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అధిత్య, డాక్టర్ డైసీ, స్థానిక వైద్యులు అశోక్‌రెడ్డి, రేష్మలు అవసరమైన వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, గ్రామ సర్పంచ్ భూక్యా సునీతాబాయి, ఎంపీపీ భూక్యా శాంతీబాయి, ఎంపీడీఓ జీ నితిన్, కార్యదర్శి శ్రీనివాసరావు, అంజిరెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశలు, నాయకులు పాల్గొన్నారు.

చీరాల రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష సేవలు పేదలకు వరమని మలేరియా యూనిట్ ఆఫీసర్ సిహెచ్. శేషుబాబు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాపరాజుతోట, వైకుంఠపురం, ఉజిలిపేట ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి వైద్య సేవలు అందించారు. అర్బన్ పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ యాకోబు సమక్షంలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి ప్రజల వద్దకే వెళ్లి వైద్య సేవలందించడం గొప్ప విషయమని డాక్టర్ యాకోబు అన్నారు.



మార్టూరులో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



పమిడిపాడులో కార్యక్రమానికి వస్తున్న రోగులతో అధికారులు



రాజుబంగారుపాలెంలో జగనన్న వైద్యశిబిరంలో అధికారులు, వైద్య సిబ్బంది



పూసపాడులో జగనన్న వైద్యశిబిరంలో అధికారులు, వైద్య సిబ్బంది



కావూరివారిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



చీరాలలో ఇంటివద్దనే మహిళకు బీపీ చెక్ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది



యనమదలలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో పాల్గొన్న వైద్యాధికారులు

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి

ఇంకొల్లు (యద్దనపూడి): పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డినే మళ్లీ సీఎంగా చేసుకుందామని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఇంకొల్లులోని సొసైటీ ఆవరణలో 'ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు వైఎస్ జగన్ కావాలి' అనే కార్యక్రమంపై పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులతో సమావేశం నిర్వహించారు. కరోనా కష్టకాలంలో కూడా నవరత్నాల పథకాలతో ప్రజలను ఆదుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. గత టీడీపీ పాలనలో అవినీతి ఏరులై పారిందన్నారు. ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోకుండా కేవలం ప్రచార, ఆర్భాటాలకే కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో చేసిన అరాచకం నేటికి ప్రజలు మర్చిపోలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆమంచి పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని బలోపేతం చేసేలా ప్రతి కార్యకర్త కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బండ్ల సుబ్బారావు, మండల కన్వీనర్ బండారు ప్రభాకర్, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ యు. ధనుంజయ్‌రాజు, జేసీఎస్ మండల కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, సర్పంచ్ ఏజర్ల ప్రసన్న సైమన్, మాజీ జెడ్పీటీసీ నూతలపాటి బలరాం, ఎంపీటీసీ రావి పేరయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దినేని హనుమంతురావు, అడపా సుదాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ ఉమ్రాన్ ఆలీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంకొల్లులో హాజరైన నాయకులు, కార్యకర్తలు



పర్చూరులో మాట్లాడుతున్న ఆమంచి

గేర్ మార్చాల్సిన సమయం వచ్చింది..

అని ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల స్పందన ఉందని ఇదే ఆత్మవిశ్వాసం, ఇదే ధైర్యం, ముందస్తు ప్రణాళికతో పార్టీ శ్రేణులు అడుగులు వేయాలని ఆమంచి అన్నారు. పర్చూరులోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో చినగంజాం మండల ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలతో ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి ? కార్యక్రమంలో పాల్గొని వారికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మున్నం నాగేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ బాబురావు, ఎంపీటీసీ సభ్యులు అమంచి సుబ్బారావు, కోడూరి గోవిందు, నల్లమోపు పద్మప్రియ, మండల జేసీఎస్ కన్వీనర్ కోమట్ల శివరామిరెడ్డి, కొల్లాటి కోండలు, అక్కల చంద్రరెడ్డి, మరెళ్ల రామకృష్ణ చౌదరి, జీ.రామకృష్ణరెడ్డి, పి.లక్ష్మీ నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలతో పాడి రైతులకు మేలు

చీరాల టౌన్: పాడి రైతులు, పశుపోషకుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈపురుపాలెం పశు వైద్యురాలు పావని సూచించారు. మంగళవారం మండలంలోని బోయినవారిపాలెంలోని రైతు భరోసా కేంద్రంలో వైఎస్సార్ పశుపోషణపై గ్రామంలోని పశుపోషకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గొప్ప పథకాలు ప్రవేశపెట్టారన్నారు. వైఎస్సార్ పశునష్ట పరిహారం, జగనన్న పాలవెల్లువ, జగనన్న జీవక్రాంతి పథకాలతో పాటుగా వైఎస్సార్ చేయూత ద్వారా మహిళలకు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు పంపిణీ చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పాడి రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని పశువులు, గొర్రెలు, జీవాల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పశుపోషకులకు అందిస్తున్న రాయితీ పథకాలు, దాణా వివరాలు తెలియజేశారు. సమావేశంలో గ్రామంలోని రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

చెన్నయ్య మృతి పార్టీకి తీరని లోటు

జే.పంగులూరు: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ముప్పవరం గ్రామానికి చెందిన పూసల చెన్నయ్య (84) మంగళవారం గుండెపోటుతో చనిపోయాడు. చెన్నయ్య గత కొంత కాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆదివారం ఉదయం గుంటూరు వెళ్లి పరీక్షలు చెయించుకొని వచ్చాడు. సోమవారం ఒక్కసారిగా గుండెపోటు రావడంతో బంధువులు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ చనిపోయినట్లు బంధువులు తెలిపారు. చెన్నయ్యకు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నాడు. శింగరకొండ ట్రస్ట్ బోర్డు మెంబరుగా, వ్యవసాయ మార్కెట్ సభ్యుడిగా, జాగర్లమూడివారిపాలెం పరపతి సభ్యుడిగా పనిచేశాడు. మంగళవారం ఏపీ శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య చెన్నయ్య మృతదేహానికి నివాళులర్పించారు. చెన్నయ్య మరణం పార్టీకి తీరని లోటుని తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించాడు.



చెన్నయ్య భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న కృష్ణచైతన్య

ఆదర్శపాలన జగనన్నతోనే సాధ్యం

- గడప గడపలో ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

బల్లికురవ: సీఎం జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలతో ఆదర్శపాలన అందిస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని వెలమవారిపాలెం గ్రామంలో మంగళవారం రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చైతన్య పాల్గొని అధికారులతో కలిసి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు గ్రామస్తు సమస్యలు తెలుసుకున్నారు. ఏరాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయటం లేదని ఇతర రాష్ట్రాల సీఎంలు సైతం జగనన్న పాలనను ఆదర్శంగా తీసుకుంటున్నారని చైతన్య అన్నారు. ప్రతిపక్షాలైన టీడీపీ, జనసేన ఎన్ని కుట్రలు పన్నినా ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని చైతన్య అన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, జేసీఎస్ అధ్యక్షుడు టీ.నరేష్, సర్పంచ్ నూనె ప్రభుదాసు ఎంపీటీసీ అంజమ్మబాయి, స్థానిక నేతలు మామిళ్లపల్లి చిరంజీవరావు, వద్ది వెంకటేశ్వరరావు, టి. సుబ్బారావు, చింతల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వృద్ధురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

దాడి కేసులో ఐదుగురిపై కేసు

మార్టూరు: వ్యక్తిపై నడిరోడ్డు మీద దాడి చేసిన విషయమై ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై కమలాకర్ వివరాల ప్రకారం.. స్థానిక గొట్టిపాటి హనుమంతరావు కాలనీకి చెందిన పఠాన్ సులేమాన్‌పై అదే కాలనీకి చెందిన ఐదుగురు గత ఆదివారం రాత్రి గన్నవరం రోడ్డులో కత్తితో దాడి చేసి గాయపరిచారు. ఈ విషయమై సోమవారం రాత్రి సులేమాన్ ఇచ్చిన ఫిర్యాదుతో పఠాన్ సుభానీ, కరీముల్లా, జాకీర్, జాబేర్, ఖాశీంవలీలపై కేసు నమోదు చేశారు.

కూతురు అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు

మార్టూరు: తమ కుమార్తె కనిపించడం లేదంటూ మార్టూరు పోలీసు స్టేషన్‌లో తండ్రి ఫిర్యాదు చేశాడు. బాధితుల వివరాల మేరకు.. ద్రోణాదుల ఎస్సీ కాలనీకి చెందిన పోపూరి శ్రీనివాసరావు తన 22 సంవత్సరాల వయస్సు కలిగిన తన కుమార్తె ఈనెల 1వ తేదీ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదు చేశాడు. కుమార్తె ఆచూకీ కోసం బంధువుల వద్ద విచారించిన తెలియక పోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, భరణి నక్షత్రం, పంచమి తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంటల నుంచి 1.30 గంటల వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు.